# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com






ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 40 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం 04 మే-2025 పేజీలు : 8 వెల : 4-00




దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం

## మానవాళి మనుగడకు
# ఉగ్రవాదం ప్రమాదకరం

న్యూఢిల్లీ,మే3 : మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు.


మిగతాది 2లో...


## పారదర్శకంగా
# ఇందిరమ్మ ఇళ్ల పథకం



అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్,మే3

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు.


మిగతాది 2లో...





# రేషన్‌కార్డుదారులకు శుభవార్త

## -కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు

అమరావతి,మే3

: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు.

చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

## -పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మే3

తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# బుగ్గమఠం భూముల సర్వే

తిరుపతి,మే3

తిరుపతిలో బుగ్గమఠం భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వేయర్ చిట్టిబాబు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం పర్యటన దృష్ట్యా గత నెలలో సర్వే వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆక్రమిత బుగ్గమఠం భూముల సర్వే కోసం గత నెల 11న దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు- మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు.సర్వే నంబర్లలో 3.88 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులు అందించారు. అయితే.. ఆ భూములతో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తన సోదరుడు ద్వారకానాథరెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు.

# కేంద్రం కులగణన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం విజయం:

ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ

భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో

రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే

ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.

మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

హైదరాబాద్,మే3(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్య్రం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# పునరుజ్జీవన దిశగా ప్రాణహిత-చేవెళ్ల

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి,మే3(ఆర్ఎన్ఎ): జిల్లాలోని మల్టీస్టేజ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన ప్రాణహిత-చేవెళ్ల పునరుజ్జీవన దిశగా సాగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమిక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అనంతరం మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి ప్రజల జీవనాధారం ఈ ప్రాజెక్టు అని పేర్కొన్న ఆయన, ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో రూ.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఇటీ-వల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమీక్షలో కూడా ప్రాజెక్టు పురోగతిపై చర్చించామని తెలిపారు. కొండం చెరువు వద్ద ప్రాణహిత ప్రాజెక్టు ప్రాథమికంగా 0.80 టీ-ఎంసీలకు డిజైన్ చేయబడిందని, అయితే గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దీనిని 3.5 టీ-ఎంసీలకు పెంచారని షబ్బీర్ అలీ వివరించారు. ఇది వల్ల 9 గ్రామాలు , తండాలు ముంపుకు గురవుతాయని స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీ-వల జరిగిన సమీక్షలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సైతం అభ్యంతరాలు తెలిపారని వెల్లడించిన షబ్బీర్ అలీ, త్వరలో పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పురోగతిలో భాగంగా ప్రభుత్వంస్థాయిలో భూసేకరణకు రూ. 23.15 కోట్ల నిధులు విడుదల చేయబడ్డాయని షబ్బీర్ అలీ తెలిపారు. దీంట్లో భాగంగా మొదటి విడతగా 316 ఎకరాల భూసేకరణను చేపట్టనున్నట్లు-, మొత్తం 619 మంది రైతులకు పరిహారం చెల్లించే పక్రియ ప్రారంభం అయిందని పేర్కొన్నారు. తిమ్మక్‌పల్లి వద్ద 1.4 టీ-ఎంసీల పనులు వారం రోజుల్లో ప్రారంభిస్తామని, వెంటనే రెండో విడత భూసేకరణ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం ప్రణాళిక ప్రకారం కామారెడ్డి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్షియం అని స్పష్టం చేశారు.

# కులగణన ఆత్మగౌరవ వ్యవహారం

## -కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన తేజస్వీ యాదవ్

పాట్నా,మే3

త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కలతోపాటే.. కులగణన కూడా చేపడతామని కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ స్వాగతించారు. ఈ నిర్ణయం.. దేశం సమానత్వంవైపు సాగే ప్రయాణంలో మార్పును తీసుకొచ్చే క్షణమని తాజాగా తేజస్వియాదవ్ ప్రధాని మోడీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. కులగణన కేవలం సమాచారానికి సంబంధించిన అంశమే కాదు.. అనేక మంది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన లేఖలో తెలిపారు. అయితే కులగణన సర్వేను కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా నిర్వహించాలని తేజస్వియాదవ్ సూచించారు. కులగణనకు సంబంధించిన డేటాను వ్యవస్థాగత సంస్కరణలు చేయడానికి ఉపయోగిస్తారా లేదా మునుపటి కమిషన్‌ల నివేదికల మాదిరిగానే ఉంచేస్తారా అని ప్రధానిని ప్రశ్నించారు. కులగణన చేపట్టాలని ఎన్నో ఎళ్లుగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా ఎన్‌డిఎ ప్రభుత్వం పట్టించుకోకుండా దేశ ప్రజల్లో విభజనలు సృష్టించడం సరైన చర్య కాదని తేజస్వి తన లేఖలో పేర్కొన్నారు. మొదటగా బీహార్ కుల సర్వే చేపట్టినప్పుడు కేంద్రం పదేపదే దానిని అడ్డుకుంది. అయినప్పటికీ ఇప్పటికైనా కేంద్రం సరైన నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనివల్ల సమాజంలో చాలాకాలంగా అణచివేతకు గురవుతున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణన డేటా సామాజిక రక్షణ, రిజర్వేషన్ విధానాల సమగ్ర సమీక్షకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అదేవిధంగా రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని కూడా పునఃపరిశీలించాలని తేజస్వి కేంద్రాన్ని కోరారు.

# సంపాదకీయం

## మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

శనివారం 3-5-2025

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు

### చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు

న్యూఢిల్లీ,మే3(

అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. ఇప్పుడు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. వ్యాపారులు కూడా సమయం చూసి ధరలు పెంచేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.2వేల వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.950అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో



రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.560కి చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఇవన్నీ కూడా తగ్గింప ప్రయత్నాలు చేయడం లేదు.

# పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి

### దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ,మే3( )

:దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది.ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే



అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

### కాంగ్రెస్‌పై భ్రమలు తొలగి పోయాయి

# రైతును విస్మరించిన కాంగ్రెస్

నిజామాబాద్,మే3 :

వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పాలన ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అన్నదాతలకు బిఆర్ఎస్, కెసిఆర్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల రైతులు, వారి కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్కకెసిఆర్ మాత్రమే రైతులకు మేలు చేయగలరని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడు కోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో కెసిఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకున్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై బిఆర్ఎస్ అనేక చర్యలు తీసుకోగా ఇప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా



కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను బిఆర్ఎస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు.

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు
## ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం

అమరావతి,మే3 :
ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

# వర్షాలతో కల్లాల్లోనే తడిసిన ధాన్యం

## పలుచోట్ల నీట మునిగిన పంటలు



ఖమ్మం,మే3( సాయి సూర్య): రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే .. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపోవడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సెంటర్లు ఏర్పాటుచేసి కాంటాలు పెట్టేలోపే వాన పడడంతో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలో ఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. సకాలంలో కాంటాలు పెట్టి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. మా ఆరుగాలపు శ్రమ ఫలించింది. పంట చేతికొచ్చింది. తేమ కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టాం. ఒకటి రెండు రోజుల్లో కాంటాలు వేస్తే ఇక ఫలితం చేతికొచ్చినట్లే..' అనుకున్న అన్నదాతలను గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం అంతులేని నష్టాన్ని మిగిల్చింది. కూసుమంచి మండలంలో నష్ట తీవ్రత అధికంగా ఉంది. చేగొమ్మ గ్రామంలో ధాన్యపు రాసులు నీట మునిగాయి. గాలిదుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వర్షానికి ధాన్యమంతా తడిచిముద్దయింది. అలాగే, మరో 10 రోజుల్లో కోయాల్సి ఉన్న మామిడి పండ్లు కూడా ఈదురుగాలులకు నేలరాలాయి. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనూ, కల్లాల్లోనూ ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. తన ఏడాది కష్టాన్ని సుమారు గంటపాటు– వచ్చిన ఈదురుగాలి, వర్షం నేలపాలు చేశాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన
# కృష్ణవేణి టాలెంట్ స్కూల్(తుర్కయంజాల్ బ్రాంచ్) విద్యార్థులు.

## - విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.






తుర్కయంజాల్,( సూర్య టుడే):పదవ తరగతి పరీక్ష ఫలితాలలోతుర్కయంజాల్ మున్సిపల్ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీ లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు 19మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణతను సాధించారు. 574మార్కులతో జి. అక్షర ప్రథమ స్థానం కైవసం చేసుకోగా 567 మార్కులతో పి. రాంవివేక్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి , మాజీ కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ హాజరై పాఠశాల డైరెక్టర్ బి భవిత తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపదో తరగతి పరీక్ష ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (తుర్కయంజాల్ బ్రాంచ్) విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రపంచంలో మనిషి జీవన మనుగడకు విద్య ఎంతో కీలకమైన అంశమని అందుకోసం ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాన్ని ఫలితంగా ఉన్నత మార్కులు సంపాదించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరం అవుతుందని సూచించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ బోనగిరి కరుణ్‌కుమార్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# చింతపట్ల, నంది వనపర్తి లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలన

యాచారం సూర్య న్యూస్ ( మే 03):.
మండల పరిధిలోని యాచారం, నందివనపర్తి, చింతపట్లలో డిఆర్డిఏ ద్వారా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కేంద్రాల వద్ద రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను డిపిఎంలు నరసింహ, విలాస్ రావు సందర్శించి పరిశీలించారు. రైతులు దాన్ని అన్ని తగిన విధంగా ఆరబెట్టుకొని నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ధాన్యంలో 17 శాతం ఉండేలా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించేలా చూడాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 మద్దతు ధర ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమలో ఏపీఎం సాంబశివుడు సీసీ గణేష్, నర్సింహ, అశోక్, స్వరూప శ్రీహరి పాల్గొన్నారు.



# వర్షాలతో కల్లాల్లోనే
# తడిసిన ధాన్యం

## -పలుచోట్ల నీట మునిగిన పంటలు

ఖమ్మం,మే3
రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే .. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపోవడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సెంటర్లు ఏర్పాటుచేసి కాంటాలు పెట్టేలోపే వాన పడడంతో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలో
ఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. సకాలంలో కాంటాలు పెట్టి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. మా ఆరుగాలపు శ్రమ ఫలించింది. పంట చేతికొచ్చింది. తేమ కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టాం. ఒకటి రెండు రోజుల్లో కాంటాలు వేస్తే ఇక ఫలితం చేతికొచ్చినట్లే..' అనుకున్న అన్నదాతలను గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం అంతులేని నష్టాన్ని మిగిల్చింది. కూసుమంచి మండలంలో నష్ట తీవ్రత అధికంగా ఉంది. చేగొమ్మ గ్రామంలో ధాన్యపు రాసులు నీట మునిగాయి. గాలిదుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వర్షానికి ధాన్యమంతా తడిచిముద్దయింది. అలాగే, మరో 10 రోజుల్లో కోయాల్సి ఉన్న మామిడి పండ్లు కూడా ఈదురుగాలులకు నేలరాలాయి. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనూ, కల్లాల్లోనూ ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. తన ఏడాది కష్టాన్ని సుమారు గంటపాటు– వచ్చిన ఈదురుగాలి, వర్షం నేలపాలు చేశాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.



# పత్తి కొనుగోళ్లలో
# రూ.3వేల కోట్ల కుంభకోణం

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ

హైదరాబాద్,మే3
పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.


# రాజీవ్ యువ వికాస పథకం పై
# బ్యాంక్ అధికారులతో సమావేశం
## -ఎంపిడిఓ నరేందర్ రెడ్డి

యాచారం సూర్య న్యూస్) మే 03):. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాస పథకంపై పంచాయతీ కార్యదర్శులు, బ్యాంకు అధికారులు, కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హుల అందరిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక చేసి పథకం లబ్ధి పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, సూపరిండెండెంట్ శైలజ, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, బ్యాంకు అధికారులను కార్పోరేషన్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 2 నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్-2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు



చేరుకునే విధంగాబస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శించుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

## మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పోస్టర్ ఆవిష్కరణ.

## భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష..









సూర్య టుడే న్యూస్ ప్రతినిధి
వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు..ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు, అనంతరం స్వామివారిని దర్శించుకున్న శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు..ఈనెల 17వ తేదీన జరగనున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పోస్టర్ ను ఆలయ ఈవో.. మరియు అధికారులు తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు..కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1982వ 10వ తరగతి బ్యాచ్ మిత్రులు చెందిన అందజేసిన మంచినీటి శీతలీకరణ మంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు...అనంతరం భక్తులు స్వామివారికి తలనీలాలు ఇచ్చే ప్రాంతాన్ని, అన్నదానప్రసాద కేంద్రాన్ని సందర్శించి భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు... వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు మరియు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు... అనంతరం అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పరిశీలించి ఎమ్మెల్యే తగు సూచనలు చేశారు...ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు మన్నం కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, తలతోటి మస్తాన్ గొర్రెపాటి మాధవ మార్తాల సుబ్బారెడ్డి




పోతురాజు బుజ్జి మరియు 1982 జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 10 తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు...

# దశాబ్దాల బీసీల పోరాటానికి ప్రధాని ముగింపు చెప్పారు

**జటిల సమస్యల పరిష్కారం మోడీకే సాధ్యం**

**వీరభద్రాచారి,ఓబీసీ సంక్షేమ సంఘం.**

ఒంగోలు, :సూర్య టుడే న్యూస్ ప్రతినిధి
భారత దేశానికి దశాబ్దాలుగా సవాళ్ళుగా మారిన అనేక జటిలమైన సమస్యలు పరిష్కారంలో ప్రధాని నరేంద్రమోడీ విజయవంతంగా తన పాలన సాగిస్తున్నారని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకులు జి.వీరభద్రాచారి కొనియాడారు. శనివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న జనగణనలో కులగణన కూడా చేయాలన్న నిర్ణయం తీసుకున్న మోడీ ప్రభుత్వం అభినందనీయమన్నారు.దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా బీసీలు సంఘటితమై ఉద్యమిస్తున్న అంశానికి నేడు ముగింపు చెప్పిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. జనాభాలో సగంగా,ఓటర్లలో సగంగా ఉన్న బీసీల ఆకాంక్ష నేడు కులగణనతో నెరవేరుతుందని అన్నారు.దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ బీసీలను విస్మరించిందని,అధికారంలో ఉన్నపుడు బీసీ కుల గణన పై నోరెత్తని రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నపుడు మాత్రం రంకెలు వేస్తున్నారని వీరభద్రాచారి ఎద్దేవా చేశారు.దేశంలో త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 369,రామ జన్మభూమి, వక్ఫ్ సవరణ బిల్లు,నేడు బీసీ కులగణన లాంటి సమస్యలు పరిష్కారం ఆయన సంక్షేమ సమర్థ పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రధాని మోడీపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు



అభ్యంతరకరమని,వెనక్కు తీసుకోవాలన్నారు. బీసీ ప్రధాని గా బీసీ ల పురోగతి మోడీ తోనే సాధ్యమని వీర భద్రాచారి విశ్వాసం వ్యక్తం చేశారు

# సచివాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**-ఉద్యోగులందరూ విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాలి. లేనిచో చర్యలు తప్పవు.**

**-ఉద్యోగులు హాజరు రిజిస్టర్ లో తప్పనిసరిగా సంతకాలు చేయాలి.**

**-ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలి... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**-సచివాలయ ఉద్యోగుల విధులకు సక్రమంగా హాజరు కానిచో చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉద్యోగులకు హెచ్చరించారు.**

వలేటివారిపాలెం సూర్య టుడే న్యూస్ ప్రతినిధి
మండలం శాఖవరం సచివాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు...హాజరు పట్టి మరియు రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు..ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలని,అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే



# ఉపాధి హామీ పనులను తనిఖీ

## -డి.ఎల్ పి ఓ శంకర్ నాయక్.





చింతపల్లి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 3
ల చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను దేవరకొండ డివిజన్ డి ఎల్ పి ఓ శంకర్ నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి డ్రైనేజీ విద్యుత్ దీపాలు, త్రాగునీటి సమస్యపై ప్రజలతో చర్చించారు. గ్రామంలో ఏమైనా నీటి సమస్య డ్రైనేజీ సమస్య ఉందా అని గ్రామప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కూలీలతో చర్చించి ఉపాధి పనులు ఏ విధంగా నడుస్తున్నాయి వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా అని కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. అదేవిధంగా ఉపాధి హామీ పని వద్ద ఎంతమంది కూలీలు హాజరవుతున్నారని హాజరు పట్టికను కూడా పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియం షెడ్డును పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలోని రికార్డ్స్ తనిఖీ చేసి గ్రామపంచాయతీ కార్యదర్శికి తగిన సూచనలు అందజేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు గత తొమ్మిది నెలల నుండి జీతం అందడం లేదని ఆ కార్మికులు డి ఎల్ పి ఓ దృష్టికి తీసుకువెళ్లారు. మీకు అందే జీతాలను వారం రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తారని వర్కర్లకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ వర్కర్లు శ్రద్ధతో గ్రామంలో ఎలాంటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీ ఓ రవికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి హరి కృష్ణ గ్రామపంచాయతీ కార్మికులు ఉపాధి కూలీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బైక్‌ను దగ్ధం చేసిన గుర్తుతెలియని దుండగులు



చింతపల్లి- సూర్య టుడే న్యూస్ ప్రతినిధి :ఇంటి ఎదుట గ్రామ పంచాయతీ వద్ద పార్క్ చేసిన టీఎస్ %ూ%5 ఇఎస్ 6181 నెంబర్ పల్సర్ బైక్ ను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చే సిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయిని పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్ఐ బి. యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం కిష్టరాయనిపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీరాములు రోజు మాదిరి గానే యధావిధిగా ఇంటి ఇంటి ఎదుట తన బైక్ పార్క్ చేసి నిద్రపోయాడు.అర్ధరాత్రి 1.10 నిమిషాలకు అతని తండ్రి మోర రామచంద్రం మూత్ర విసర్జనకు బయటికి వెళ్లగా పల్సర్ బైకు తగలబడుతుండడంతో అది చూసి కుమారుడైన శ్రీరాములుకు చెప్పాడు. వెంటనే వెళ్లి చూడగా పల్సర్ బైక్ మంటల్లోఖాళీ పోతుండడంతో నీటితో మంటలను ఆర్పేశాడు. అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తన బైక్ కు నిప్పు పెట్టి దగ్ధం చేసినట్లు బాధితుడు ఆరోపించారు.శనివారం బాధితుడు శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గుడ్లూరు, : సూర్య టుడే న్యూస్ ప్రతినిధి
మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి శనివారం గుడ్లూరు వాస్తవ్యులు వృత్తిరీత్యా బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న శికాకొల్లు వీరబ్రహ్మం ఆర్థికంగా సహకరించారు. ముందుగా వారి తల్లిదండ్రులైన శిఖకొల్లు గోవిందయ్య, కళావతి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఈ ఉచిత మజ్జిగను వారే స్వయంగా ప్రయాణికులకు అలాగే పాదచారులకు వాహనదారులకు అందించారు.ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు ఎయిర్టెల్ చిన్న మాట్లాడుతూ వారానికి మూడు రోజులు ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నామని దాతల ద్వారానే ఈ మజ్జిగ పంపిణీని ప్రయాణికులకు అందిస్తున్నామని ఈ కార్యక్రమం జరుగుతున్నప్పుడు తీసినటువంటి ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేయటం ద్వారా ఆఫొటోస్ చూసి వారిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు దాతలు ముందుకు వస్తారని ఆలోచనతో ముందుకు పోతున్నామని అన్నారు. అలా వచ్చిన వారు చాలామంది ఉన్నారని తెలిపారు,ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరించే దాతలు అందరిని ఆ సీతారామాంజనేయ స్వామి చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.అలాగే ప్రతిరోజు ఉచిత కూలింగ్ మంచినీటి చలివేంద్రాన్ని కూడా బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేశామని ఈ మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి. ప్రమీల సుధాకర్ , ఎయిర్టెల్ చిన్న,,అలాగే ఆర్యవైశ్య పెద్దలు తుమ్మలపెంట. కొండయ్య శెట్టి ,పాదర్తి సుబ్బారావు , ఎస్.వీరబ్రహ్మం కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య యూత్ అచ్యుతమణి,చెక్క. ప్రదీప్, వికాస్ సెట్ మరియు మల్లెబోయిన మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

వలేటివారిపాలెం సూర్య టుడే న్యూస్ ప్రతినిధి
మండలం శాఖవరం గ్రామంలో వడ్లమూడి వరమ్మ ఇటీవల మరణించారు.ఈ శనివారం వరమ్మ ఇంటి వద్ద జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకట్రావు, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం పాండురంగారావు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్‌ను ప్రోత్సహిస్తున్న తహసీల్దార్ పై పిర్యాదు

## -అక్రమ తవ్వకాల పై ప్రశ్నిస్తే దాడులు చేయాలని చూడటం సిగ్గుచేటు

## - జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన బిఎస్పి జిల్లా ఇంచార్జి మోహన్

రాయికోడ్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లో అక్రమ మొరం తవ్వకాలను ప్రోత్సహస్తూ ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న రాయికోడ్ మండల తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మోహన్ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి కి పిర్యాదు చేశారు. మర్చి 27 న అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకోవాలని రాయికోడ్ తహసీల్దార్ కు తమ పార్టీ తరపున వినతి పత్రం అందజేశామన్నారు. అయినా తనకేం పట్టనట్లు కనీసం పట్టించుకోలేదన్నారు. అక్రమ మైనింగ్ దారులకు వత్తాసు పలికెలా వ్యవహారిస్తున్నాడని ఆరోపించారు. తాజాగా మండలం లోని శంషాద్దీన్ పూర్ గ్రామ శివారు లో అక్రమంగా ఎలాంటి అనుమతులు



లేకుండా మొరం తవ్వుతుండటం పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు విన్నవించమన్నారు. మైనింగ్ జరుపుతున్న ప్రాంతానికి వస్తామని చెప్పి తమను పంపించారన్నారు. అనంతరం అక్రమ మైనింగ్ జరుపుతున్న వారికి సమాచారం ఇచ్చి అధికార దుర్వినియోగం చేశారన్నారు. దీంతో మైనింగ్ జరుపుతున్న వారు తమతో వాగ్వివదానికి



దిగి దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. అక్రమాలను ప్రశ్నించిన తమ పై దాడి చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ తాతంగానికి కారణమైన తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సంగారెడ్డి బిఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు యం దావీద్, నాయకుడు సతీష్ తదితరులు ఉన్నారు..



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించండి

## -జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



(హాస్పిటల్ )కర్నూలు,మే 03 సూర్య టుడే న్యూస్ ప్రతినిధి : శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు.ఆదోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సందర్భంగా శనివారం వారిని జిల్లా కలెక్టర్ పరామర్శించారు..పురుషుల మరియు స్త్రీల వార్డులలో చికిత్స పొందుతున్న వారి దగ్గరకు వెళ్ళి జిల్లా కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు ధైర్యం చెప్పారు..గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను కలెక్టర్ కు వివరించారు..జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పర్యటనలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి , జిల్లా అధ్యక్షుడు వీరన్న పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టికాలను వేసిన పశువైద్యాధికారులు

రాయికోడ్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని పిప్పడ్ పల్లి,నాగన్ పల్లి గ్రామాలలో గాలికుంటు వ్యాధి సోకకుండా శనివారం పలు ఆవులు,ఎద్దులు,లేగా దూడలు, గేదెలకు పశు వైద్యాధికారులు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది,ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ తమ పశువులు, జంతువులకు ఎటువంటి వ్యాధులు సోకిన వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించి వాటి నుండి కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పాండ్యన్,ఓఎస్ ఏంఎ ఘూని, గోపాల మిత్రలు, కె.బాబయ్య,శివకుమార్,సుఖేశ్ పాల్ ఎల్ఎస్ఏ,రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో బీజేపీ మండలాధ్యక్షుల నియామకం

### ూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన అరుణ్‌రాజ్ శేరికార్

(నారాయణఖేడ్: సూర్య టుడే న్యూస్ ప్రతినిధి



నియోజకవర్గంలోని అన్ని మండలాలకు బీజేపీ మండలాధ్యక్షులను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి కి, మాజీ ఎంపీ బి.బి. పాటిల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప , మాజీ ఎమ్మెల్యే విజయపాల్రెడ్డి లకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్ కృతజ్ఞతలు తెలిపారు.శనివారం అయన మాట్లాడుతూ కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యకర్తలంతా ఒకజట్టుగా పని చేస్తూ, పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలపరిచే దిశగా కృషి చేయాలని కోరారు.అలాగే, రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం అనివార్యం అని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులు


## -సీపీఐ డివిజన్ కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి



చేర్యాల,మే04 సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నిలుస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారని సీపీఐ డివిజన్ కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నాడు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీనియర్ జర్నలిస్టులు మల్లిగారి బిక్షపతి,అందే అశోక్,గర్నపల్లి లింగం ల సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించాడు.1993 నుంచి ఐక్యరాజ్యసమితి మీడియా స్వేచ్ఛపై వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నాడు.పత్రిక స్వేచ్ఛ పట్ల నిబద్ధతను గౌరవించవలసిన అవసరాన్ని ఈ దినోత్సవం గుర్తు చేస్తుందని అన్నాడు.ప్రపంచవ్యాప్తంగా పత్రిక స్వేచ్ఛను అంచనా వేయడం దాన్ని పరిరక్షించడం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళు లర్పించడం పత్రిక దినోత్సవ లక్ష్యం అని అన్నాడు.జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభం

# సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



(నారాయణఖేడ్

పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సతీష్ దేశ్ముఖ్ కూతురి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.12,000 చెక్కును లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి శనివారం స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి, రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ విఠల్ రావు, మండల యువత అధ్యక్షులు మచ్చేందర్ తదితరులుపాల్గొన్నారు.లబ్ధిదారులు మరియు కుటుంబ సభ్యులు ఈ సాయం కోసం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు

(జహీరాబాద్. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

జహీరాబాద్ మండలంలోని శేకపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు మండల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నాడు ఘనంగా జరిగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి కి శాలువకప్పి పులమలతో సత్కరించగా సహచర కార్యదర్శులు కేక్ కట్ చెయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ నిత్యం గ్రామ సమస్యల గురించి ప్రస్తావిస్తూ అహర్నిశలు వాటి పరిష్కరం కోసం తపిస్తున్న కార్యదర్శి భాగ్యలక్ష్మి నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గత 3 సం రాలుగా శేకపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి విధులు నిర్వహిస్తు అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సమత, మొహమ్మద్ మాక్సుద్, నాగలక్ష్మి, సిబ్బంది మొహమ్మద్ మహేముద్, మొహమ్మద్ నసిరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బీరప్ప స్వామి బోనాల ఊరేగింపు మహోత్సవం

రాయికోడ్)సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవంలో భాగంగా శనివారం బోనాల ఊరేగింపు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.గొల్లబీర్లా ఒగ్గుకథ కళాకారులు డోలు వాయిద్యాలతో పిల్లలు, పెద్దలు,యువకుల ఆటపాటలతో పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు బీరప్ప స్వామికి బోనాలను సమర్పించారు,ఈ సందర్భంగా జాతర ప్రారంభం నుండి ముగింపు వరకు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించడం జరుగుతోందని, అలాగే 14వ తేదీ ఆదివారం బీరప్ప స్వామి కామరతిదేవి ల కళ్యాణం నిర్వహించనున్నట్లు గొల్ల కురుమ సంఘం సభ్యులు తెలిపారు.

# వేసవిలో వడదెబ్బకు జాగ్రతలు పాటించాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

(సంగారెడ్డి సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరుగుతుండడంతో, వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదం కూడా పెరుగుతున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల మధ్య ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించడం అత్యవసరమని కలెక్టర్ సూచించారు.వడదెబ్బ ప్రభావానికి బయట పనిచేసే ప్రజలతోపాటు, ఇంట్లో ఉండే వృద్ధులు, చిన్నారులు కూడా లోనవుతారని పేర్కొన్నారు.

తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ ప్రాణాపాయంగా మారే అవకాశముందని కలెక్టర్ హెచ్చరించారు.చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. టోపీ, గొడుగు వాడటం, చక్కటి రంగుల సున్నితమైన దుస్తులు ధరించడం మంచిదన్నారుమధ్యాహ్న వేళ బయటకు వెళ్లవద్దని ఎండ తీవ్రంగా ఉండే మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకూడదన్నారు. అత్యవసరంగా వెళితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కొన్నారు.తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలనీ,పిల్లలు మరియు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం అని,ఈ వర్గాల వారు ఎండలో ఉండకూడదన్నారు.

వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచడం మంచిదనీ సూచించారు.

విశేషంగా మందులు తీసుకుంటున్నవారు డాక్టర్ సూచనల మేరకు వాటిని తీసుకోవాలన్నారు.జిల్లాలోని ప్రజలు సూచనలను పాటిస్తే, వేసవిలో వడదెబ్బ వంటి సమస్యలను నివారించవచ్చునితెలిపారు



# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

(నారాయణ ఖేడ్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

బేతెస్థ పరిశుద్ధాత్మ ప్రార్థన మినిస్ట్రీస్ నారాయణఖేడ్ వారు నిర్వహించు ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం మధ్యాహ్నం 12 : 30 నిమిషాలకు నిర్వహించబడును అని నిర్వాహకులు తెలిపారు. స్థలం జగన్నాథ్ పూర్ కట్టెల మిషన్ వెనుకల ఉంటుంది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.




# ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

## -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

మీడియా నాడి న్యూస్ నంద్యాల
ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, %ఖీూూ% నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.






# డిగ్రీలో మెడికల్ కోడింగ్, సైబర్ క్రైమ్ కోర్సులు ఉండడం అభినందనీయం

## - వైష్ణవి డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ప్రశంస




మీడియా నాడి : ఎమ్మిగనూరు
వైష్ణవి డిగ్రీ కళాశాలలో మెడికల్ కోడింగ్, సైబర్ క్రైమ్ కోర్సులు ఉండడం అభినందనీయమని పట్టణ ప్రముఖ వైద్యులు స్త్రీ నిపుణురాలు డాక్టర్ శిల్ప, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోజ్, పట్టణ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఇంటర్ షిప్ ప్రోగ్రాం లో భాగంగా బీఎస్సీ కంప్యూటర్స్ విద్యార్థులకు రెండు నెలల సైబర్ క్రైమ్ శిక్షణ కార్యక్రమం, అలాగే బీఎస్సీ బీ జెడ్ సి విద్యార్థులకు మెడికల్ కోడింగ్ పై మూడు నెలల శిక్షణ కార్యక్రమం సంబంధించిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైష్ణవి డిగ్రీ కళాశాల చైర్మన్ జీడి లింగప్ప, కరస్పాండెంట్ సత్య శ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చదువుతో పాటు ఉపాధి కోర్సులు అవసరమని, మంచి భవిష్యత్తు కోసం యాజమాన్యం తీసుకొచ్చిన కోర్సులను విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని పేర్కొన్నారు. మెడికల్ కోడింగ్, సైబర్ క్రైమ్ ఇలాంటి కోర్సులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నగరాల్లో ఈ కోర్సులకు లక్షల్లో వెచ్చించాల్సి ఉంటుందని వారన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ విద్య తో పాటు అన్ని పనుల్లో భాగస్వామ్యం కావాలన్నారు. కొత్తదనం కోసం విద్యార్థులు నిత్యం అన్వేషించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు ఈ వయసులో కొన్ని కోరికలు పుడుతూ ఉంటాయని వాటిని వదిలి వేసినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఏమి అవసరమో వాటిని వినియోగించుకోవాలని అనవసరమైన వాటి జోలికి పోయి సమస్యలు కొని తెచ్చుకోకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కోడింగ్, సైబర్ క్రైమ్ టీచింగ్ నిర్వాహకులు సుధీర్ నాగరాజు వైష్ణవి ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

## -వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయండి

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

మీడియా నాడి న్యూస్ నంద్యాల
నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు - నియంత్రణ పై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారా వల్ల కలిగే అనర్థాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఏ కేటగిరీగా, 19 గ్రామాలు బి కేటగిరీగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని... ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన



కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ జి.రాజకుమారి సూపర్డెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు. నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండా పై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...







మీడియా నాడి( క్రైమ్ )కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు,ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. గత వారంలో కర్నూలు జిల్లా పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గారు తెలిపారు. రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు కాగా, 6 మంది మృతి చెందారని, 10 మంది గాయపడినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 170 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హాజరు పరిచామన్నారు.

# శ్రామిక మహిళా చట్టాల అమలుకు ఉద్యమించాలి

మీడియా నాడి : ఎమ్మిగనూరు
శ్రామిక మహిళల చట్టాల అమలకు ఉద్యమించాలి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ , సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు పిలుపునిచ్చారు . శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 139 వ మే డే జెండా ఆవిష్కరణ ఐసిడిఎస్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ సభకు రూరల్ కార్యదర్శి కే శైలజ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు కార్యదర్శిలు పి గోవిందు బి రాముడు అర్బన్ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ చికాగో నగరంలో 1886లో శ్రామిక మహిళా కార్మికుల ఆధ్వర్యంలో 8 గంటల పని విధానం కొరకు వీరోచిత పోరాటాలు నిర్వహించి ప్రాణాలర్పించారని రక్తం చిందించి ఎర్ర గుడ్డ నేడు కార్మికులకు ఎర్రజెండా చిహ్నంగా అందించారని కొనియాడారు అదే స్ఫూర్తితో నేడు భారతదేశంలో 20 కోట్ల మంది శ్రామిక మహిళలు కు కనీస వేతనం లేక గ్రాచుటీ లేక పెన్షన్ సౌకర్యం లేక పెట్టుబడుదారుల ప్రభుత్వము శ్రామిక మహిళల చేత శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల నడుస్తున్న శ్రామిక మహిళల




చట్టాలు అమలు కావడం లేదని పనికి తగిన వేతనము కనీస వేతనము అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం కల్లిబొల్లి మాటలు చెప్పి వికాస్ భారత్ పేరుతో శ్రామిక మహిళలను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు అంగన్వాడీ కార్మికులకు పని భారం పెంచుతూ కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు గత ప్రభుత్వం ఐదు సంవత్సరములు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఉద్యమాలను అణిచివేయడానికి ప్రయత్నించిందని కానీ పోరాట పట్టి మా వల్ల సమరశీల ఉద్యమాలు చేసిన చరిత్ర అంగన్వాడీలకు దక్కిందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం శ్రామిక మహిళల పట్ల చులకనగా చూస్తుందని శ్రామిక మహిళలు కేటాయించిన చట్టాలను రద్దు చేయడానికి వ్యతిరేకిస్తుందని 29 రకాల ఉన్న చట్టాలను రద్దు పరచి శ్రామిక మహిళ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని , ఈ చట్టాలు రద్దు కొరకు మే 20న దేశవ్యాప్తంగా శ్రామిక మహిళలు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని మేడే సందర్భంగా సిఐటియు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ నాయకులు నీరజ షమీం అరుణ నాగలక్ష్మి మల్లేశ్వరి వెంకటేశ్వరమ్మ లక్ష్మీదేవి సంధ్య సుధారాణి హుస్సేన్ అమ్మ సుజాత రంగమ్మ శ్రీదేవి తిప్పమ్మ మరియు సిఐటియు నాయకులు బీ.కాలప్ప పి రాజు ఎం గిరి భాష రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కావలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో "జర్నలిస్టు డే"

కావలి,
కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో "జర్నలిస్టు డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలికి చెందిన సీనియర్ జర్నలిస్టులు గెర్రే వెంకటేశ్వర్లు, నంది అవార్డు గ్రహీత, డా. పాదర్తి నాగరాజు, బొగ్గవరపు నారాయణ, సుబ్బారావులను సత్కరించారు. ఈ సందర్భంగా తటవర్తి రమేష్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనది అన్నారు. సహృదయులను సన్మానించడం తన అభిమతం అన్నారు. మా ఆర్యవైశ్య జర్నలిస్ట్ మిత్రులు



సమాజంలో ఇంకా రాణించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి సురేష్, గాదంశెట్టి



మధుసూదన్, వేముల సునీల్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.... ఎస్సై వరప్రసాద్.

మీడియా నాడి రుద్రవరం.
ప్రజలు వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూవేసవి కాలం లో ప్రజలు ఊర్లకు వెళ్ళడం, ఆరుబయట లేదా మేడ మీద నిద్రించడం జరుగుతుంది కావున దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అందరూ ఇంటి లో డబ్బులు, బంగారం మరియు విలువైన వస్తువులను ఉంచకుండా బ్యాంక్ లో కానీ,మరే ఇతర చోట కానీ భద్రంగా ఉంచుకోవలెను. అలాగే దేవాలయాల్లో విలువైన వస్తువులు, హుండీ లో నగదు ఉంచకుండా ప్రతి రోజు గుడి నుండి తీసి భద్రపరుచుకోవలెను. ఇలా చేయడం వల్ల దొంగతనాలు దోపిడీల నుంచి రక్షణ ఉంటుందని ఎస్ఐ తెలిపారు





# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్



ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు. ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# చిరు సరసన మరోమారు నయనతార


### అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు



చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

### నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్



నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికిందరాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.

# హైదరాబాద్‌కి ఇంకా ఛాన్స్ ఉందా?

ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు. అప్పుడే సన్ రైజర్స్ 14 పాయింట్లతో టాప్ 4లో ఉంటుంది. ఇక్కడ నెట్ రన్ రేట్ అత్యంత కీలకం. రన్ రేట్ మెరుగ్గా లేనట్లయితే అసాధ్యం. ఈ లెక్కన హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపైనా ఆధారపడాల్సింది. ముఖ్యంగా ముంబై, ఆర్సీబీ , గుజరాత్, పంజాబ్ తదుపరి మ్యాచ్ ల ఫలితాలు సన్ రైజర్స్ క్వాలిఫైయింగ్ అవకాశాలపై ప్రభావం చూపుతాయి. హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ లు ఢిల్లీ, కోల్ కతా, ఆర్సీబీ, లఖ్ నవూ జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో ఒక్క మ్యాచులో ఓడినా సన్ రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత ఏడాది ఆర్సీబీ ఒక్క శాతం అవకాశంను కూడా వదలకుండా పోరాడి టాప్ 4లోకి దూసుకువచ్చింది. ఈసారి అదే స్ఫూర్తితో సన్ రైజర్స్ పోరాడితే ప్లే బెర్త్ ఖాయం చేసుకోవడం పక్కా. అయితే ఈ ప్రెడిక్షన్ కాస్త కష్టంగానే ఉన్నా అసాధ్యమేమీ అవ్వదు. ఐపీఎల్ వంటి టోర్నీలో చివరి వరకు ఏదైనా జరగవచ్చు. అందుకే సన్ రైజర్స్ పట్టు వదలకుండా పోరాడాల్సి ఉంది.



# బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది

14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు. వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.www.sai suryaadaily.com.